మీ గళం.. మా కలం...!

# నమస్తే హైదరాబాద్

www.namasthehyderabad.in

తెలుగు దిన పత్రిక

రంగా రెడ్డి సంపుటి : 13 సంచిక :11 ఎడిటర్: గొడిశాల సోమయ్య బుధవారం 05-06-2024 పేజీలు :4 వెల : 2రూ

విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ విశేష ప్రజాదరణ పొందుతున్న నమస్తే హైదరాబాద్ తెలుగు దినపత్రికకు తెలంగాణ రాష్ట్రం లోని అన్ని జిల్లా, మండల కేంద్రాలలో విలేకరులు కావలెను

సీనియర్‌లకు ప్రాధాన్యం కొత్తవారికి అవకాశం

Ph: 93474 45050



# తెలంగాణ లోక్‌సభ ఎన్నికల ఫలితాలు

**నమస్తే హైదరాబాద్ :** తెలంగాణ లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీ సత్తాచాటాయి. ఆ రెండు పార్టీలు తలా 8 నియోజకవర్గాల్లో గెలిచాయి. అయితే పదేళ్లు రాష్ట్రాన్ని పాలించిన బీఆర్‌ఎస్ ఏ ఒక్క స్థానంలోనూ ప్రభావం చూపలేకపోయింది. విజయం ఖాయమని భావించిన మెదక్ స్థానంలోనూ బీజేపీ విజయం సాధించింది. లోక్‌సభ ఎన్నికల ఫలితాలకు సంబంధించిన టాప్ హైలైట్స్ ఇవే..

తెలంగాణలో మొత్తం 17 పార్లమెంటు నియోజకవర్గాల్లో కాంగ్రెస్ ఎనిమిది, బీజేపీ ఎనిమిది, %వీ×వీ% ఒక స్థానంలో విజయం సాధించాయి. అందరూ ఊహించినట్లుగా %వీ×వీ% తన సిట్టింగ్ స్థానాన్ని మరోసారి కాపాడుకుంది. నల్లగొండ, ఖమ్మం, భువనగిరి పార్లమెంటు స్థానాల్లో కాంగ్రెస్ అఖండ మెజారిటీతో విజయం సాధించింది. కాంగ్రెస్ సీనియర్ నేత జానారెడ్డి కుమారుడు రఘువీర్ రెడ్డి నల్లగొండ స్థానం నుంచి ఐదు లక్షల 52 వేల ఓట్లతో ప్రత్యర్థిపై విజయం సాధించారు. ఈ సారి లోక్‌సభ ఎన్నికల్లో తెలంగాణలో లభించిన అత్యధిక మెజార్టీ ఇది. అలాగే వరంగల్ నుంచి కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్య ఘన విజయం సాధించారు. మహబూబాబాద్ నుంచి బలరాం నాయక్, నాగర్ కర్నూలు నుంచి మల్లురవి, జహీరాబాద్ నుంచి షెట్కార్, పెద్దపల్లి స్థానాల్లో కాంగ్రెస్ అభ్యర్థులు ఘన విజయం సాధించారు.

మహబూబ్‌నగర్ నుంచి డీకే అరుణ, నిజామాబాద్, కరీంనగర్ నుంచి సిట్టింగ్ ఎంపీలు అరవింద్, బండి సంజయ్ ఘన విజయం సాధించారు. మల్కాజ్‌గిరిలో ఈటల, సికింద్రాబాద్ నుంచి కిషన్‌రెడ్డి, చేవెళ్ల నుంచి కొండా, మెదక్ నుంచి రఘునందన్‌రావు, ఆదిలాబాద్ నుంచి నగేశ్ విజయం సాధించారు.

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లాగే బీఆర్‌ఎస్‌కు మరోసారి షాకిచ్చారు ఓటర్లు. రాష్ట్రవ్యాప్తంగా 17 స్థానాల్లో పోటీ చేసిన బీఆర్‌ఎస్.. ఏ ఒక్క స్థానంలోనూ ప్రభావం చూపలేక చతికిల పడింది. ఒక్కసీటు కూడా రాకపోవడంతో నేతలు, కార్యకర్తలు నైరాశ్యంలో మునిగారు. తెలంగాణలో 14 స్థానాల్లో విజయం సాధిస్తామన్న సీఎం రేవంత్‌రెడ్డి అంచనాలు తప్పాయి. కాంగ్రెస్ సింగిల్ డిజిట్‌కే పరిమితం అయ్యింది. బీజేపీ మాత్రం అనూహ్యంగా పుంజుకుంది. 2019 ఎన్నికల్లో 4 స్థానాలు గెలవగా ఈ సారి 8 సీట్లు సాధించింది.

తెలంగాణలో కాంగ్రెస్ శ్రేణులు సంబురాలు చేసుకున్నారు. ఆ పార్టీ కార్యాలయాలు నేతలు, కార్యకర్తల సంబురాలతో మిన్నంటాయి. గాంధీభవన్‌లో సీనియర్ నేత వీ. హనుమంతరావు డోలు వాయిస్తూ సంబురాలు జరుపుకున్నారు. కార్యకర్తలు బాణాసంచా పేల్చి స్వీట్లు పంచుకున్నారు.

కాంగ్రెస్‌కు దీటుగా 8 స్థానాల్లో విజయం సాధించిన బీజేపీ సంబురాలు మిన్నాంటాయి. హైదరాబాద్ బీజేపీ కార్యాలయంలో టపాసులు కాల్చి స్వీట్లు పంచుకున్నారు. మల్కాజ్‌గిరిలో ఈటల రాజేందర్ గెలుపుపై కార్యకర్తలు డాన్సులతో హోరెత్తించారు.

తెలంగాణలో జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో పలువురు ప్రముఖులు ఓటమి చెందారు. మాజీ మంత్రులు దానం నాగేందర్, పద్మారావు గౌడ్, నామా నాగేశ్వరరావు, జీవన్ రెడ్డి, బాజిరెడ్డి గోవర్ధన్ రెడ్డి, బోయినపల్లి వినోద్ కుమార్, చల్లా వంశీచంద్ రెడ్డి, బూర నర్సయ్య గౌడ్, ఆర్‌ఎస్ ప్రవీణ్ కుమార్, మాలోత్ కవిత, బీబీ పాటిల్, కొప్పుల ఈశ్వర్, రంజిత్ రెడ్డి, కాసాని తదితులు ఓటమి చెందారు.

## రేవంత్ రెడ్డి శపథం




**నమస్తే హైదరాబాద్ :** తెలంగాణలో హోరాహోరీగా సాగిన లోక్ సభ ఎన్నికల ఫలితాలు వెల్లడయ్యాయి. కాగా.. ఈ ఫలితాలు సర్వత్రా ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి. రాష్ట్రంలో మూడు ప్రధాన పార్టీలు బరిలో నిలవగా.. కేవలం కాంగ్రెస్, బీజేపీ మధ్యే హోరాహోరీ పోటీ నడిచింది. బీఆర్‌ఎస్ కనీసం పోటీ కూడా ఇవ్వలేకపోవటం గమనార్హం. ఈ క్రమంలో.. బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ (%ఖుశ్రీఝుఎబత్శ్రీఖు ఖుతీఖుఎఖు =ఖుఎఖు =ఖుశీ%)కు సీఎం రేవంత్ రెడ్డి (%రూఅబఎబశ్రీఖు =వఝుత్ప్ర =వఎఎఎ%) చేసిన ఓపెన్ ఛాలెంజ్ ట్రెండింగ్ అవుతోంది. ఫిబ్రవరి 27వ తేదీన నిర్వహించిన చేవెళ్ల సభలో ప్రసంగిస్తూ.. బీఆర్‌ఎస్ పార్టీని ఒక్క సీటు కూడా గెలువనివ్వనంటూ శపథం చేశారు రేవంత్ రెడ్డి. కాంగ్రెస్ ప్రభుత్వంపై కేటీఆర్ చేసే కామెంట్లపై స్పందిస్తూ.. "సొల్లువాగుడు వాగే కేటీఆర్‌కు నేను సవాల్ విసురుతున్నా... నేనే ముఖ్యమంత్రిని... నేనే పీసీసీ ప్రెసిడెంట్‌ను... రేపు రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో నేను సవాల్ విసురుతున్నా... చేతనైతే... నీకు దమ్ముంటే.. నువ్వు మొగోడివైతే... ఈ తెలంగాణ రాష్ట్రంలో.. బిడ్డ ఒక్క సీటు గెలిచి చూపించూ... నీ అయ్యా.. నువ్వు వస్తావా? నీ అయ్య వస్తాడా..? మా కార్యకర్తలు చూసుకుంటారు... బిడ్డా" అంటూ రేవంత్ రెడ్డి ఘాటుగా ఓపెన్ ఛాలెంజ్ విసిరారు.

2లో

## దెబ్బ మీద దెబ్బ.



**నమస్తే హైదరాబాద్ :** ఓడలు బండ్లవుతాయి.. బండ్లు ఓడలవుతాయనే సామెత సమకాలీన రాజకీయాల్లో భారత రాష్ట్ర సమితికి సరిగ్గా సరిపోతుందని చెప్పాలి. పార్టీ ఏర్పాటు చేసిన తర్వాత తొలి పార్లమెంట్ ఎన్నికలకు కేసీఆర్ కుటుంబం దూరంగా ఉండటం బీఆర్‌ఎస్‌ను ఊహించని దెబ్బ కొట్టింది. లోక్‌సభలో ప్రాతినిధ్యం లేకుండా పోవడం మరో దెబ్బ. 2014 నుంచి 2023 నవంబర్ వరకు దాదాపు పదేళ్లు తెలంగాణ అధికార పార్టీగా చక్రం తిప్పిన బీఆర్‌ఎస్‌కు మొన్నటి అసెంబ్లీ ఎన్నికలు చేదు ఫలితాన్ని అందించాయి. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తర్వాత గెలిచిన ఎమ్మెల్యేలు ఒక్కొక్కరూ పార్టీని వీడటం బీఆర్‌ఎస్‌ను మరింత దెబ్బకొట్టింది. ఇప్పుడు మూలిగే నక్కపై తాటిపండు పడ్డట్టు లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ ఖాతా తెరవలేకపోవడం ఊహించని పరిణామమే. పార్టీ ఏర్పాటు చేసిన తర్వాత బీఆర్‌ఎస్‌కు లోక్‌సభలో ప్రాతినిధ్యం లేకపోవడం ఇదే మొదటిసారి. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో తొలిసారి కేసీఆర్ కుటుంబం నుంచి ఎవరూ లోక్‌సభ బరిలో నిలబడలేదు. పార్టీ ఏర్పాటు చేసిన తర్వాత 2004లో జరిగిన ఎన్నికల్లో కరీంనగర్ నుంచి కేసీఆర్ ఎంపీగా గెలిచారు. అప్పటి యూపీఏ సర్కారులో ఆయన మంత్రిగా బాధ్యతలు చేపట్టారు. 2006, 2008లో జరిగిన కరీంనగర్ పార్లమెంట్ ఉపఎన్నికలో ఆయన విజయం సాధించారు. 2009లో ఆయన మహబూబ్‌నగర్ నుంచి ఎంపీగా ఎన్నికయ్యారు.

2లో

## టీడీపీ విజయంపై రేవంత్ స్పందన..




**నమస్తే హైదరాబాద్ :** ఆంధ్రప్రదేశ్ ఎన్నికల్లో టీడీపీ నేతృత్వంలోని ఎన్డీయే కూటమి గెలుపొందడంపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు. ఈ ఎన్నికల్లో విజయం సాధించిన చంద్రబాబు, పవన్ కల్యాణ్‌లకు అభినందనలు తెలిపారు రేవంత్. ఈ మేరకు సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్'లో పోస్ట్ చేశారు సీఎం రేవంత్ రెడ్డి. ఇరు రాష్ట్రాల మధ్య సంబంధాలపైనా కీలక వ్యాఖ్యలు చేశారు రేవంత్. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల మధ్య సత్సంబంధాలను కొనసాగిస్తూ.. సమస్యలను పరిష్కరించుకుంటూ అభివృద్ధి పథం వైపు సాగుదామని ఆకాంక్షించారు.

## ఎన్నికల్లో సత్తా చాటిన 'హస్తం' వారసులు.




**నమస్తే హైదరాబాద్ :** తెలంగాణలో లోక్ సభ ఎన్నికల ఫలితాలు వెలువడ్డాయి. రాష్ట్రం మూడు ప్రధాన పార్టీలు పోటీ చేసినప్పటికీ.. పోటీ మాత్రం కాంగ్రెస్ బీజేపీ మధ్యే నడిచింది. దీంతో.. అధికార కాంగ్రెస్ పార్టీ 8 ఎంపీ సీట్లు గెలుచుకోగా.. బీజేపీ కూడా 8 స్థానాల్లో గెలుపొందింది. ఇక.. ఎంఐఎం కూడా ఒక స్థానం గెలుచుకోగా.. బీఆర్‌ఎస్ మాత్రం ఒక్క సీట్లు కూడా గెలుచుకోకుండా ఘోర పరభవాన్ని మూటగట్టుకుంది. ఇదిలా ఉంటే.. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కీలక నేతల వారసులు బరిలో దిగగా.. భారీ మెజార్టీలతో గెలిచి ఆ విజయాలను తమ తండ్రులకు బహుమతులుగా ఇచ్చారు. ఈ లోక్ సభ ఎన్నికల్లో.. కాంగ్రెస్ సీనియర్ నేత జానారెడ్డి తనయుడు రఘువీర్ రెడ్డి నల్గొండ నుంచి బరిలో దిగగా.. 5 లక్షలకు పైగా మెజార్టీతో బీజేపీ అభ్యర్థి సైదిరెడ్డిపై రికార్డు విజయం సాధించారు. ఇక.. చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ కుమారుడు గడ్డం వివేక్ కుమారుడు పెద్దపల్లి నుంచి ఎంపీగా పోటీ చేయగా.. లక్షా 30 వేలకు పైగా మెజార్టీతో గెలుపొందారు. ఇక.. బీఆర్‌ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి వచ్చిన స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి కుమార్తె కడియం కావ్య వరంగల్ నుంచి బరిలో దిగారు. కాగా.. కడియం కావ్య బీజేపీ అభ్యర్థి ఆరూరి రమేష్ మీద 2.23 లక్షల మెజార్టీతో విజయం సాధించారు. అయితే.. గెలిచిన ఎనిమిది మంది కాంగ్రెస్ అభ్యర్థుల్లో ముగ్గురు ఎంపీలు వారసులే కావటం గమనార్హం. ఇదిలా ఉంటే.. నాగర్ కర్నూల్ నుంచి బీజేపీ అభ్యర్థిగా బరిలోకి దిగిన సిట్టింగ్ ఎంపీ రాములు తనయుడు భరత్ మాత్రం ఓడిపోవటం గమనార్హం. నాగర్ కర్నూల్‌లో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి మల్లు రవి 80 వేలకు పైగా మెజార్టీతో గెలుపొందారు.

# దెబ్బ మీద దెబ్బ.

2014 అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఘనవిజయం సాధించడంతో కేసీఆర్ సీఎం అయ్యారు. ఆ ఎన్నికల్లో నిజామాబాద్ నుంచి కేసీఆర్ కుమార్తె కవిత ఎంపీగా ఎన్నికయ్యారు. 2019 ఎన్నికల్లో ఆమె బీజేపీ అభ్యర్థి ధర్మపురి అరవింద్ చేతిలో ఓటమిపాలయ్యారు. ఈ ఎన్నికల్లో ఆమె పోటీ చేయలేదు. అలాగే కేసీఆర్ కుటుంబం నుంచి ఈ పార్లమెంట్ ఎన్నికల్లో ఎవరూ పోటీ చేయలేదు.వాస్తవానికి పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేసేందుకు బీఆర్ఎస్ సిట్టింగ్ ఎంపీలు చాలా మంది విముఖత చూపారు. టికెట్ ప్రకటించిన తర్వాత చాలా మంది పార్టీ ఫిరాయించారు. ఐదు నెలల కాంగ్రెస్ పాలనకు, తమ పదేళ్ల పాలనకు తేడా చూసి పార్లమెంట్ ఎన్నికల్లో ఓటు వేయాలని కేసీఆర్ కేటీఆర్, బీఆర్ఎస్ ముఖ్యనాయకులు విస్తృతంగా ప్రచారం చేసినా ప్రజలు ఆదరించలేదు. పోటీచేసిన స్థానాల్లో మహబూబాబాద్, ఖమ్మంలో మాత్రమే బీఆర్ఎస్ అభ్యర్థులు రెండో స్థానంలో నిలిచారు. హైదరాబాద్‌లో లోక్‌సభ నియోజకవర్గంలో బీఆర్ఎస్ నాలుగో స్థానానికి పరిమితమైంది. మిగిలిన 14 నియోజకవర్గాల్లో బీఆర్ఎస్ మూడో స్థానంలోలో నిలిచింది.ఈ పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణలో పోలైన ఓట్లలో బీఆర్ఎస్ కేవలం 16.69 శాతం ఓట్లు మాత్రమే రాబట్టగలిగింది. సంఖ్యాపరంగా ఇది పెద్దగానే కనిపిస్తున్నా అవి సీట్ల రూపంలోకి మారలేదు. ఓట్లపరంగా చూస్తే ఇది కేవలం 36 లక్షల 19 వేల 626 మాత్రమే..

# రేవంత్ రెడ్డి శపథం

సభా వేదికపై చేసిన చేసిన శపథాన్ని రేవంత్ రెడ్డి నెగ్గించుకున్నారు. అందుకు సాక్ష్యమే ఈరోజు వెలువడిన ఫలితాలు. బీఆర్ఎస్‌కు ఒక్క సీటు కూడా రాకుండా చేయటంలో రేవంత్ రెడ్డి సక్సెస్ అయ్యారని.. సోషల్ మీడియాలో చర్చ నడుస్తోంది.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన మొదటి రోజు నుంచే.. బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన తప్పులను ఎత్తిచూపుతూ.. వాటిని జనాల్లోకి తీసుకెళ్లే పనిని భూజానికెత్తుకున్నారు. ఒకవైపు కాళేశ్వరం, మరోవైపు ఫోన్ ట్యాపింగ్.. ఇలా అన్ని శాఖల్లో జరిగిన అవినీతిని వెలుగులోకి తీసుకురావటంపైనే దృష్టి సారించారు. సభలు, సమావేశాల్లోనూ బీఆర్ఎస్ సర్కారు వైఫల్యాలను ఎండగట్టారు. అటుట సోషల్ మీడియాలోనూ విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్‌ను కట్టడి చేయటమే కాకుండా.. ఇటు కాంగ్రెస్ శ్రేణులను రెట్టింపు ఉత్సాహంతో పని చేసేలా దిశానిర్దేశం చేశారు రేవంత్ రెడ్డి.

## అబ్బసాని పుట్టినరోజు సందర్భంగా బిర్యానీ పంపిణీ చేసిన ఖయ్యూం



ఘట్కేసర్ జూన్ 4 (నమస్తే హైదరాబాద్): మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ మండలంతెలంగాణ ఉద్యమకారుడు ఘట్కేసర్ మాజీ సర్పంచ్ జన చైతన్య సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు అబ్బసాని యాదగిరి యాదవ్ జన్మదినోత్సవ సందర్భంగా ఘట్కేసర్ మండల్ లోని చౌదరిగుడా లోని లహరి వృద్ధ ఆశ్రమంలో ఘట్కేసర్ మున్సిపల్ మైనార్టీ నాయకులు మహమ్మద్ అబ్దుల్ ఖయ్యూం ఆధ్వర్యంలో బిర్యాని పొట్లాలను పంచడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఘట్కేసర్ మున్సిపల్ కౌన్సిలర్ కుతాడి రవీందర్, మాజీ వార్డ్ మెంబర్ బర్ల దేవేందర్ ముదిరాజ్, ఇడబ్ల్యూఎస్ కాలనీ అధ్యక్షులు ఆంజనేయులుపంతులు, దంతూరి గోపాల్, నాగభూషణం, రవి,సత్యనారాయణ, పెరుక వెంకటేష్, బర్ల రాధాకృష్ణ ముదిరాజ్, సారా శ్రీనివాస్ గౌడ్, కడుపోల్ల రాజు, వీరేందర్ యాదవ్, సుధాకర్, మధు, రాజు, సురేష్, ప్రవీణ్, భాను, గురు, పసుపుల రవి, బండి శివ ,రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

## కడియం కావ్య కు ధ్రువీకరణ పత్రం అందజేసిన ఎన్నికల అధికారులు



నమస్తే హైదరాబాద్ (హన్మకొండ ప్రతినిధి):వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి భారీ మెజారిటీతో గెలుపొందిన డాక్టర్ కడియం కావ్య కి జిల్లా కలెక్టర్ ప్రావిణ్య,ఎన్నికల అధికారులు ఫామ్ 22 ధ్రువీకరణ పత్రాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర అటవీ, పర్యాటక, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, శాసనసభ్యులు, రేవూరి ప్రకాష్ రెడ్డి గారు, కడియం శ్రీహరి గారు, నాయిని రాజేందర్ రెడ్డి గారు, కె ఆర్ నాగరాజు గారు, గండ్ర సత్యనారాయణ గారు, మేయర్ గుండు సుధారాణి గారు, వరంగల్ డిసిసి అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ తదితరులు ఉన్నారు.

## కాలేజీ కి వెళ్లిన విద్యార్థిని అదృశ్యం



ఘట్కేసర్ జూన్ 4 (నమస్తే హైదరాబాద్) మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మండల్, ఘట్కేసర్ సీఐ సైదులు తెలిపిన వివరాల ప్రకారం, ఘట్కేసర్ పిఎస్ పరిధి అవుషాపూర్ లోని అనురాగ్ అగ్రికల్చర్ యూనివర్సిటీలో బీఎస్సీ అగ్రికల్చర్ మొదటి సంవత్సరం చదువుతున్న దాసోజు సంజన(18) అనే విద్యార్థిని అదృశ్యం. ఉప్పల్ విజయపూరి కాలనీలో నివాసం ఉంటున్న సంజన, నిన్న అనురాగ్ యూనివర్సిటీకి కాలేజీ బస్సులో వెళ్లి రాకపోవడంతో సంజన తల్లి భవాని యూనివర్సిటీలో సంజన ఆచూకీ కోసం అరా తీసారు. కాలేజీకి వచ్చిన సంజన, కాలేజీ సమయం అయిపోగానే బస్సులో వెళ్ళిందని సంజన తల్లి భవానికి సమాచారం ఇచ్చిన యూనివర్సిటీ అధికారులు. సంజన ఆచూకీ తెలియకపోవడంతో ఘట్కేసర్ పోలీస్ స్టేషన్లో సంజన తల్లి భవాని పిర్యాదు చేశారని తెలిపారు. సంజన తల్లి భవాని ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నమని తెలిపారు....

## పవన్ కళ్యాణ్ గెలుపుతో ఆనందం వ్యక్తం చేసిన పవన్ అభిమానులు




నమస్తే హైదరాబాద్ (హన్మకొండ ప్రతినిధి)ఈరోజు హనుమకొండ జిల్లా కాజీపేట మండలం మడికొండ చౌరస్తాలో ఈరోజు పవన్ కళ్యాణ్ అభిమానులు పెద్ద ఎత్తున బాలసంచలు కాల్చి కేక్ కటింగ్ చేసి వారు ఇష్టపడే హీరో విజయానికి ఆనందం వ్యక్తం చేశారు ఆయన ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మనస్ఫూర్తి గ కోరుకున్నారు ఈ కార్యక్రమంలో పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ హనుమకొండ డిస్టిక్ ప్రెసిడెంట్ పల్లపు మధు తాళ్ల పెల్లి బాలు జాన పట్ల రామ్ హరీష్ యాదగిరి వీరేష్ రాజు మహేష్ లక్ష్మణ్ నాని తదితరులు యువకులు కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## కడియం కావ్య గెలుపుతో కాంగ్రెస్ పార్టీ నాయకుల సంబరాలు



దేవరుప్పుల ( నమస్తే హైదరాబాద్) పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు వరంగల్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కడియం కావ్య భారీ మెజార్టీతో గెలిచిన సందర్భంగా దేవరుప్పుల మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నల్ల శ్రీరాములు ఆధ్వర్యంలో ప్రధాన చౌరస్తాలో భారీ ఎత్తున ర్యాలీ తీసి టపాసులు కాల్చి సంబరాలు జరుపుకున్నారు అనంతరం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున చేరుకొని జై కాంగ్రెస్ అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా నల్ల శ్రీరాములు మాట్లాడుతూ రాహుల్ గాంధీకి సోనియా గాంధీకిఎమ్మెల్యే యశస్విని రెడ్డికి ఇంచార్జ్ ఝాన్సీ రెడ్డికి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. బి ఆర్ఎస్ పార్టీ 10 సంవత్సరాలు అధికారంలో ఉండి ప్రజల కష్టాలు పట్టించుకోకుండా పోయారని అన్నారు. పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే యశస్విని రెడ్డిని అలాగే ఎంపీ అభ్యర్థి కడియం కావ్య ను కూడా గెలిపించుకున్నామని. అందుకు ప్రజల కష్టాలు బాధలు తీరుతాయని కొనియాడారు. పాలకుర్తి ఎమ్మెల్యే వరంగల్ ఎంపీ యంగ్ లీడర్లు వచ్చారని వారిద్దరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని అన్నారు. కాంగ్రెస్ అంటే అభివృద్ధి గుర్తుపెట్టుకోవాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలకు తెలిపారు ఈ కార్యక్రమంలోని. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, యువకులు, యువత, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు,

## చామల గెలుపు పట్ల హర్షం

### బాణ సంచాలు పేల్చిన కాంగ్రెస్ నాయకులు



నమస్తే హైద్రాబాద్ తిరుమలగిరి భువనగిరి పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి అత్యధిక మెజార్టీతో విజయం సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ మంగళవారం నాడు తిరుమలగిరి మున్సిపల్ కేంద్రంలోని తెలంగాణ చౌరస్తా వద్ద మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బాణా సంచాలు పేల్చారు . సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వై నరేష్ మాట్లాడుతూ భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిచామల కిరణ్ కుమార్ రెడ్డిని నియోజకవర్గ ప్రజలు అత్యధిక మెజార్టీతో గెలిపించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఇది ప్రజాపాలన విజయమని అన్నారు రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని తమ ప్రభుత్వం చేపట్టిన ప్రజా సంక్షేమ కార్యక్రమాలే నేడు ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని రెండు స్థానాలు కాంగ్రెస్ పార్టీ కైవసం చేస్తుందని ఆయన అన్నారు అలాగే తెలంగాణ రాష్ట్రంలో 8 స్థానాలను గెలిచి తమ సత్తా నిరూపించిందని ఆయన చెప్పారు. రాష్ట్రంలో పది సంవత్సరాలు పరిపాలించిన బిఆర్ఎస్ పార్టీకి ప్రజలు ఓట్ల ద్వారా తగిన గుణపాఠం చెప్పారని అన్నారు రానున్న రోజుల్లో బిఆర్ఎస్ పార్టీ పూర్తిగా నామరూపాలు లేకుండా పోవడం ఖాయమని ఆయన చెప్పారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో నిరుపేదల సంక్షేమం కోసం ఎన్నో పథకాలను ప్రవేశపెట్టారని ఆయన చెప్పారు ఇప్పటికే వంద రోజుల్లో ఆరు గ్యారెంటీలను అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి కే దక్కిందని ఆయన చెప్పారు ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి సంకేపల్లి కొండల్ రెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ చాగంటి అనసూయ రాములు పిఏ సి ఎస్ చైర్మన్ పాలపు చంద్రశేఖర్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ధరావత్ జుమ్మిలాల్, ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులు కందుకూరి అంబేద్కర్ మీడియా ఇంచార్జి కందుకూరి లక్ష్మయ్య,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మూల అశోక్ రెడ్డి మున్సిపల్ అధ్యక్షులు పేరాల వీరేష్ ఎం డి హాఫిజ్ పత్తేపురం సుధాకర్ రామోజీ తదితరులు పాల్గొన్నారు

## దేవరపుల లో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సంబరాలు



దేవరుప్పుల ( నమస్తే హైదరాబాద్) రాహుల్ గాంధీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భారత్ జూడో యాత్రతో ప్రజలలో మంచి స్పందన వచ్చిందని అందుకు ,పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి .పాలకుర్తి ఇన్చార్జ్ ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు. వరంగల్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కడియం కావ్య భారీ ఎత్తున గెలిచిన సందర్భంగా దేవరుప్పుల మండల కేంద్రంలోని పిఏసిఎస్ డైరెక్టర్ పెద్ది కృష్ణమూర్తి గౌడ్ ఆధ్వర్యంలో. కాంగ్రెస్ పార్టీ శ్రేణులు టపాసులు కాల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూవరంగల్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కడియం కావ్య చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు కుటుంబ సభ్యులకు యువకులకు యువతకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. ప్రతి కార్యకర్త కాంగ్రెస్ పార్టీ జెండా పట్టి కడియం కావ్య గెలుపు కోసం కష్టపడ్డందుకు వారందరికీ హృదయపూర్వక అభినందనలు తెలిపారు . ఈ కార్యక్రమంలోని. కాంగ్రెస్ పార్టీ నాయకులు ,కార్యకర్తలు, యువకులు ,యువత, తదితరులు పాల్గొన్నారు,

# విజయం అందించిన పెద్దపల్లి పార్లమెంట్ ప్రజలకు కృతజ్ఞతలు



నమస్తే హైదరాబాద్ : .. పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల్లో తనను ఎంపీగా ఆశీర్వదించి భారీ మెజారిటీతో గెలిపించిన పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలందరికీ, అలాగే తన గెలుపుకై అహర్నిశలు కృషిచేసిన పార్టీ నాయకులు,కార్యకర్తలు అందరికి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ కృతజ్ఞతలు తెలియజేశారు. పార్లమెంట్ ఎన్నికల్లో గెలిచిన సందర్భంగా మంచిర్యాలలో ఆయన మాట్లాడుతూ తన తాత గడ్డం వెంకటస్వామి, తండ్రి గడ్డం వివేక్ వెంకటస్వామి లను ఏ విధంగా ఆదరించారో అదేవిధంగా ఈ ఎన్నికల్లో తనను సైతం ఆదరించినందుకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ప్రజలు తనపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా పెద్దపెల్లి పార్లమెంటును అన్ని రంగాల్లో అభివృద్ధి పరుస్తానని ఆయన హామీ ఇచ్చారు.

# ఎమ్మెల్యే వినోద్ కు శుభాకాంక్షలు తెలిపిన మైనార్టీ నాయకులు



నమస్తే హైదరాబాద్ : మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ ని పట్టణంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో ముస్లిం మైనారిటీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ గెలుపు దిశగా కొనసాగుతుండడంతో ఎమ్మెల్యేకు మైనారిటీ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు మైనారిటీ నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# శంకర్ పల్లి లో బిజెపి నాయకుల సంబరాలు



నమస్తే హైదరాబాద్ : : చేవెళ్ల ఎంపీగా బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి భారీ మెజార్టీతో గెలుపొందారు. మంగళవారం శంకర్‌పల్లి మండల కేంద్రంలోని పురవీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. అనంతరం ప్రధాన చౌరస్తాలో బిజెపి నాయకులు టపాసులు కాల్చి, మిఠాయిలు తినిపించుకొని సంబరాలు చేసుకున్నారు. కార్యక్రమంలో ఎంపీపీ గోవర్ధన్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు రాములు గౌడ్, మున్సిపల్ అధ్యక్షుడు సురేష్, సీనియర్ నాయకులు ప్రభాకర్ రెడ్డి, పరమేశ్వర్ రెడ్డి, మున్సిపల్ ఇన్చార్జి వాసుదేవ్ కన్నా, మాజీ ఉపసర్పంచ్ దండు సంతోష్ కుమార్, సురేష్, రాజ్ కుమార్, రవీందర్ రెడ్డి, విశ్వనాథ్, గోవింద్ రెడ్డి, కాశీనాథ్, కొలను సాయి కిరణ్ రెడ్డి, సతీష్ రెడ్డి, సాయికిరణ్ రెడ్డి, శ్రీకాంత్, శ్రీనివాస్, భరత్ రెడ్డి, అజయ్ గౌడ్, రాజేశ్వర్, శ్రీనివాస్, విజయ్, వీరేందర్, రఘువీర్, ప్రశాంత్ పాల్గొన్నారు.

# శంకర్ పల్లి లో పవన్ కళ్యాణ్ అభిమానుల సంబరాలు



నమస్తే హైదరాబాద్ : : ఆంధ్ర ప్రదేశ్ లో పిఠాపురం ఎమ్మెల్యేగా జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ ఎమ్మెల్యేగా గెలుపొందారు. ఈ సందర్భంగా మంగళవారం శంకర్‌పల్లి మండల కేంద్రంలో చేవెళ్ల నియోజకవర్గ పార్లమెంట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ హేమంత్ ఆధ్వర్యంలో జనసేనాని అభిమానులు పెద్ద ఎత్తున టపాసులు కాల్చి, ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకొని సంబరాలు చేసుకున్నారు. కార్యక్రమంలో ప్రేమ్ కుమార్ గౌడ్, శ్రీధర్, ఉదయ్ పాల్గొన్నారు.

# అంతర్జాతీయ పీడిత బాలల దినోత్సవం సందర్భంగా సాయి భోజన్

నమస్తే హైదరాబాద్ : . మంచిర్యాల్ జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో మధ్యాహ్నం సనాతన ధర్మ బాయిజమ్మ సాయి భక్తి ప్రచార ధార్మిక సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో దాతలు తక్కల్లపల్లి దత్తు కావ్య, కోలా గోపాల్,నీటి దాత కాడపాక మహేందర్ సహకారంతో సాయి భోజన్ అన్నదానం చేసినట్లు ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ కాంపల్లి శంకర్ –రాజేశ్వరి తెలిపారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలోని,గర్భిణీలు, బాలింతలు, బాలలు,రోగులు, అన్నార్తులు, ఆసుపత్రి సిబ్బంది, సాయి భోజన్ అన్నదాన కార్యక్రమాన్ని వినియోగించుకున్నారు. వారందరూ అన్నదానం చేయడం పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తూ, బాయిజమ్మ సాయి సేవా ట్రస్ట్ వారికి దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. బాలలు దైవంతో సమానం చిన్నపిల్లలు దేవుడితో సమానమని వారితో వెట్టి చాకిరీ చేయించడం వంటి హింస,వేధింపులకు చరమగీతం పాడాలని బాయిజమ్మ సాయి సేవ ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ కాంపల్లి శంకర్ రాజేశ్వరి ఆకాంక్షించారు. తమ ట్రస్టు ఆధ్వర్యంలో ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్నామని... భవిష్యత్తులో చిన్నపిల్లల సంక్షేమం కోసం కూడా కార్యక్రమాలు చేపట్టనున్నట్లు ఈ సందర్భంగా తెలిపారు. ఆ సాయినాధుని ఆశీర్వాదంతో



తమ సేవా కార్యక్రమాలను మరింత విస్తృతం చేస్తామని పేర్కొన్నారు. అన్నదానం చేద్దాం.. కలిసి రండి ట్రస్ట్ ద్వారా "ఆకలితో ఉన్నవారిని అతిథి సత్కారంతో ఆదరిద్దాం–అన్నదానంతో తృప్తి పరుద్దాం" అని ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ కాంపల్లి శంకర్–రాజేశ్వరి పిలుపునిచ్చారు. సేవే లక్ష్యం, సేవే మార్గంతో ట్రస్ట్ కొనసాగుతుందని,మానవ సేవే మాధవ సేవ అని త్రవిద్య, శ్రవిద్య, త్రయాక్షర్ తెలిపారు. ఈ సేవా కార్యక్రమములో ట్రస్ట్ మేనేజర్ బొద్దున సతీష్, సభ్యులు చంద్రకళ,డి మధుకర్, సేవకులు ఈగురపు భాస్కర్,పోతరాజుల తిరుపతి, డాక్టర్ లు ఆసుపత్రి సిబ్బంది, దాతలు ,తదితరులు పాల్గొన్నారు.

# ఆలంఖాన్ గూడ అంగన్వాడీ కేంద్రంలో కుళ్లిపోయిన గుడ్లు పంపిణీ...



నమస్తే హైదరాబాద్ : గర్భిణీ స్త్రీలకు, పిల్లలకు,బాలింతలకు పౌష్టికాహారం కోసం బాలామృతం పథకం ద్వారా ప్రభుత్వం కోడిగుడ్లను పంపిణీ చేస్తుంది. కొన్ని ఏజెన్సీల ద్వారా అంగన్వాడి కేంద్రాలకు కోడిగుడ్లను ప్రభుత్వం సరఫరా



చేస్తుంది. అయితే మంగళవారం రోజున శంకర్‌పల్లి మండల పరిధిలోని ఆలంఖాన్ గూడ గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో చిన్నపిల్లలకు గుడ్లను పంపిణీ చేశారు. వాటిని ఇంటికి తీసుకు వెళ్లిన లబ్ధిదారులు వాటర్ లో గుడ్లను వేసి చూడగా అవి పైకి తేలడం గమనించిన లబ్ధిదారులు వాటిని పగలగొట్టి చూడగా వాటి నుండి దుర్వాసన, అవి కుళ్లిపోయి ఉండడం గమనించిన లబ్ధిదారులు వాటిని ఫోటోలు, వీడియోలు తీశారు. ఒకవేళ ఇవి మేము గమనించకుండా వీటిని మా పిల్లలు తింటే మా పిల్లలకు ఏమైనా జరగరానిది జరిగితే ఎవరు బాధ్యతులు అని ప్రశ్నించారు? దీనిపైన సంబంధిత అధికారులు అందించి గుడ్లు సరఫరా చేసే ఏజెన్సీలు నాణ్యమైన గుడ్లు సరఫరా చేయకపోవడం వలన లేక అంగన్వాడి కేంద్రాల్లో నిల్వ ఉంచడం వలన అనే దాని పైన అధికారులు సందర్శించి చర్యలు తీసుకోవాలని, అదేవిధంగా ఇప్పటికైనా నాణ్యమైన గుడ్లను పంపిణీ చేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు. ఈ విషయమై చేవెళ్ల సిడిపివో శోభారాణిని వివరణ కోరగా అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించి వివరాలు సేకరించాలని సంబంధిత సూపర్వైజర్ ను ఆదేశించడం జరుగుతుందని తెలిపారు. నాసిరకమైన కుళ్ళిన గుడ్లు పంపిణీ చేసినట్లు తెలిస్తే సరఫరా చేస్తున్న ఏజెన్సీ పై ఉన్నతాధికారుల ఫిర్యాదు చేసి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

# చేవెళ్ల ఎంపీగా కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఘన విజయం

**– సమీప కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ గడ్డం రంజిత్ రెడ్డి పై లక్ష 1, 79,021 మెజార్టీతో గెలుపు**



నమస్తే హైదరాబాద్ : :చేవెళ్ల బీజేపీ ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి విజయం సాధించారు. దాదాపు 1 లక్ష 79,021 ఓట్ల మెజారిటీతో ఆయన విజయాన్ని కైవసం చేసుకున్నారు. కొండా విశ్వేశ్వర్ రెడ్డికి ప్రధాన పోటీగా కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ గడ్డం రంజిత్ రెడ్డి ఉండగా... ఆయనపై విజయం సాధించారు. బిఆర్ఎస్ నుంచి కాసాని జ్ఞానేశ్వర్ పోటీ చేశారు. దీంతో బీజేపీ శ్రేణులు నియోజకవర్గంలోని ఐదు మండలాల్లో సంబరాలు జరుపుకున్నారు.అనంతరం ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ భారీ మెజార్టీతో గెలిపించిన చేవెళ్ల పార్లమెంటు ప్రజలందరికీ రుణపడి ఉంటానని అన్నారు. తన గెలుపును ప్రజల విజయంగా అభివర్ణించారు. ఆయనకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఎలాంటి సమస్య ఉన్నా నిత్యం అందుబాటులో ఉండి ప్రజల సమస్యలు పరిష్కరిస్తానని అన్నారు. మూడోసారి కేంద్రంలో నరేంద్ర మోదీ ప్రధాని అవుతారని ధీమా వ్యక్తం చేశారు.

# పోరిక బలరాం నాయక్ గెలుపుతో కాంగ్రెస్ పార్టీ నాయకుల సంబురాలు



నమస్తే హైదరాబాద్ : ఖానాపురం మండల కేంద్రంలో మంగళవారం రోజున మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ విజయం సాధించడంతో కాంగ్రెస్ పార్టీ నాయకులు టపాకాయలు కాల్చి సంబరాలు జరిపారు. బిజెపి అభ్యర్థి పై కాంగ్రెస్ అభ్యర్థి భారీ మెజారిటీతో విజయం సాధించడంతో ఖానాపురం మండల కేంద్రము తో పాటు అన్ని గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ నాయకులు యువ నాయకులు సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎడ్ల జగన్ మోహన్ రెడ్డి , కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు శాఖమూరి హరి బాబు,కాంగ్రెస్ మైనారిటీ సెల్ అధ్యక్షులు ముస్తఫా,మాజీ యూత్ అధ్యక్షులు వీరమనేని సాగర్,ఖానాపురం కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు ఎడ్ల బిక్షం రెడ్డి,వార్డు మెంబెర్ సాంబయ్య,కాంగ్రెస్ పార్టీ నాయకులు గుగులోతు కిషన్ నాయక్,నాజీ తండా గ్రామ పార్టీ అధ్యక్షులు నునవత్ మోహన్ నాయక్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# సినిమా




## పవన్, చంద్రబాబు విజయంపై ఆర్జీవీ రియాక్షన్ ఇదే..



ఆంధ్రప్రదేశ్?లో కొత్త ప్రభుత్వం కొలువుదీరనుంది. అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో కూటమి ఘన విజయం సాధించిన సంగతి తెలిసిందే. అటు టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు.. జనసేన అధినేత పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ భారీ మెజారిటీతో గెలవడంతో తెలుగు రాష్ట్రాల్లోని అభిమానులు సంబరాలు చేసుకుంటున్నారు. దాదాపు పదేళ్ల పోరాటం తర్వాత పిఠాపురం ఎమ్మెల్యేగా పవన్ గెలవడంతో సినీ పరిశ్రమలో ఘనంగా సెలబ్రేషన్స్ జరుగుతున్నాయి. ముఖ్యంగా పవన్ విజయంతో టాలీవుడ్ సెలబ్రెటీస్ ఫుల్ ఖుషీ అవుతున్నారు. జనసేన అధినేతకు, చంద్రబాబుకు కంగ్రాట్స్ చెబుతూ సోషల్ మీడియాలో ట్వీట్ల వర్షాన్ని కురిపిస్తున్నారు. మెగాస్టార్ చిరంజీవి, రేణూ దేశాయ్, సాయి ధరమ్ తేజ్, నితిన్, ప్రొడ్యూసర్ నాగవంశీ, నిర్మాత ఎస్కేఎన్, కాజల్ అగర్వాల్ విషెస్ చెబుతూ ట్వీట్స్ చేశారు. అలాగే డైరెక్టర్ అనిల్ రావిపూడి, హీరో రవితేజ, రామ్ పోతినేని, మోహన్ బాబు, డైరెక్టర్ రామ్ గోపాల్ వర్మ పవన్ , చంద్రబాబు విజయం పై స్పందించారు.ముఖ్యంగా పవన్, చంద్రబాబు గెలుపు పై డైరెక్టర్ రామ్ గోపాల్ వర్మ ఆసక్తికర ట్వీట్ చేశారు. కంగ్రాట్స్ అంటూ ఫైర్ ఎమోజీలను షేర్ చేస్తూ.. పవన్ కళ్యాణ్, చంద్రబాబు, నారా లోకేష్ లను ట్యాగ్ చేశాడు. అలాగే మోహన్ బాబు రియాక్ట్ అవుతూ.. అద్భుత విజయం సాధించారు. ఇక మీ నాయకత్వంలో ఏపీ అనేది అభివృద్ధిలో దూసుకుపోతుంది అంటూ పవన్ కళ్యాణ్, చంద్రబాబు, నారా లోకేష్, బాలకృష్ణలకు కంగ్రాట్స్ చెప్పాడు.అలాగే మాస్ మాహరాజా రవితేజ రియాక్ట్ అవుతూ.. పిఠాపురంలో గెలిచిన పవన్ కళ్యాణ్ గారికి కంగ్రాట్స్. మీ జర్నీ అద్భుతంగా.. ఎన్నో కష్టాలని ఎదుర్కొని నిలబడ్డారు. ఇక మీ ప్రజా సేవ దిగ్విజయంగా సాగాలాని అందరిలోనూ స్ఫూర్తి నింపాలని కోరుకుంటున్నాను అంటూ ట్వీట్ చేశారు.



## మామిడి పండ్లను ఇష్టంగా తెగ లాగించేస్తున్నారా.?



పండ్లలో రారాజు మామిడి పండు. దీని రుచికి సాటి మరోటి ఉండదంటే అతిశయోక్తి కాదు. మామిడిపండ్లను చూస్తేనే నోరూరుతుంది అందరికీ? దీనిని ఇష్టపడనివారుండరు. రుచిలోనే కాదు ఇవి ఆరోగ్యానికీ ఎంతో మేలు చేస్తాయి. అయితే వీటిని తినడానికి ఓ పద్ధతి ఉంటుంది. మరి మీరు మామిడిపళ్లను సరైన పద్ధతిలోనే తింటున్నారా? ఒక్కసారి ఆలోచించండి. పండును తినడానికి పద్ధతేంటండి బాబు%ా% అనుకుంటున్నారా? అవును.. మామిడిపండ్ల మీద ఒకరకం ఫైటిక్ ఆమ్లం ఉంటుంది. ఇది చర్మానికి తగిలితే అలర్జీ తలెత్తొచ్చు. దురద పుట్టొచ్చు. అందువల్ల మామిడికాయలనైనా, పండ్లనైనా శుభ్రంగా కడగటం చాలా ముఖ్యం. తొడిమ వద్ద అంటుకొనే సొన పూర్తిగా పోయేలా శుభ్రం చేయాలి. ఇందుకోసం మామిడిపండ్లను నీటిలో కనీసం అరగంట సేపు నానబెట్టి, కడగటం మంచిది. దీంతో అధికంగా ఉన్న ఫైటిక్ ఆమ్లం తొలగిపోతుంది.ఆయుర్వేదం ప్రకారం– భోజనంతో పాటు పండ్లను తినకూడదు. కానీ, మామిడిపండ్లు దీనికి మినహాయింపు. వీటిని పాలతో కలిపి తీసుకుంటే మంచి బలవర్ధకంగా పనిచేస్తుంది. అంతేకాదు.. శృంగారం మీద ఆసక్తినీ పెంచుతుంది. పిత్త, వాత దోషాలను తగ్గిస్తుంది. అయితే జీర్ణ సమస్యలు.. రుమటాయిడ్ ఆర్థ్రయిటిస్, సొరియాసిస్, ల్యూపస్ వంటి ఆటోఇమ్యూన్ జబ్బులు.. చర్మ సమస్యలు గలవారు మామిడిపండ్లను పాలతో కలిపి తీసుకోకూడదు.ఇక మామిడిలో యాంటీఆక్సిడెంట్ల గుణాలతో కూడిన గ్యాలటానిన్లు, మ్యాంగిఫెరిన్ వంటి వృక్ష రసాయనాలు దండిగా ఉంటాయి. ఇవి విశృంఖల కణాల దుష్ప్రభావాలను అడ్డుకుంటున్నట్టు అధ్యయనాలు చెబుతున్నాయి. అయితే తొక్కతో పాటు తింటేనే ఇవి అందుతాయి. ఎందుకంటే ఇవి తొక్క కిందే ఉంటాయి కాబట్టి. మామిడిపండ్లు విసర్జన సాఫీగా అయ్యేలా చేస్తాయి. ఇవి దీర్ఘకాల మలబద్ధకం తగ్గటానికీ తోడ్పడుతున్నట్టు బయటపడింది. మామిడిలో విటమిన్ ఎ, సి దండిగా ఉంటాయి. ఇవి చర్మం బిగుతుగా ఉండటానికి తోడ్పడే కొలాజెన్ ఏర్పడటంలో పాలు పంచుకుంటాయి. అంటే ఇవి చర్మం నిగనిగకూ తోడ్పడతాయన్నమాట. ఇలా వృద్ధాప్య ఛాయలనూ తగ్గిస్తాయి.

## మిగిలిన టీని పదే పదే వేడి చేసి తాగుతున్నారా..



మన దేశంలో చాలా మందికి ఉదయం నిద్రలోంచి లేవగానే టీ తాగే అలవాటు ఉంటుంది. దాదాపు మనందరికీ మిల్క్ టీ అంటే చాలా ఇష్టం. ఆ టీ తాగకపోతే విపరీతమైన తలనొప్పి వస్తుంది. కప్పు టీ కడుపులో పడకపోతే తీవ్రమైన ఒత్తిడికి గురవుతారు. రెండు సిప్పుల చాయ్ తాగిన తరువాతే వారు చాలా రిఫ్రెష్‌గా పీలవుతారు. టీని మోతాదులో తాగితే ఎన్నో ప్రయోజనాలు కలుగుతాయి. కానీ అతిగా మాత్రం తాగకూడదు. ఇకపోతే కొంతమంది మిగిలిపోయిన టీ ని ఎప్పుడు కావాల్సి వస్తే అప్పుడు వేడి చేసుకుని తాగుతుంటారు. ఇలా చేస్తే ఏమవుతుందని ఎప్పుడూ ఆలోచించరు. టీ కాచినప్పుడు తాగితే ఎలాంటి హాని ఉండదు. కానీ పదే పదే వేడి చేసి తాగితే%ా%. సైడ్ ఎఫెక్ట్స్ చాలా వస్తాయంటున్నారు ఆరోగ్య నిపుణులు అవేంటో ఇక్కడ తెలుసుకుందాం..పోషకాలను కోల్పోతుంది: మిల్క్ టీని ఎక్కువసేపు కాచడం వల్ల దానిలోని పోషకాలను కోల్పోతుంది. ఎందుకంటే పాలలో కాల్షియం, ప్రోటీన్, విటమిన్ డి వంటి ముఖ్యమైన పోషకాలు ఉంటాయి. ఎక్కువసేపు మరిగించిన పాల టీ వీటిని కోల్పోతాయి.రుచిలో మార్పు: మిల్క్ టీని ఎక్కువసేపు మరిగించడం వల్ల దాని రుచి తగ్గుతుంది. ఎక్కువ సేపు మరిగించడం వల్ల దానికి చేదు, అసహ్యకరమైన రుచి వస్తుంది. మరో మాటలో చెప్పాలంటే, ఇది టీ నిజమైన రుచిని కోల్పోతుంది. ఇలా టీని వేడి చేసినప్పుడు శరీరానికి హాని కలిగించే బ్యాక్టీరియా వంటి సూక్ష్మజీవులు చాయ్ లో ఏర్పడతాయి.మిల్క్ టీ : ఒకసారి కాచిన టీని మళ్లీ వేడి చేసి తాగడం వల్ల వికారం, విరేచనాలు వంటి జీర్ణ సమస్యలు వస్తాయని నిపుణులు చెబుతున్నారు. అంతేకాకుండా మళ్లీ మళ్లీ టీని వేడి చేయడం వల్ల రుచిలో కూడా మార్పు వస్తుంది. టీని పదే పదే కాచడం వల్ల ప్రొటీన్లు కరిగిపోతాయి. గడ్డకడతాయి. ఇది టీ రూపాన్ని కూడా మారుస్తుంది.యాంటీ ఆక్సిడెంట్ గుణాలు తగ్గుతాయి: మిల్క్ టీని ఎక్కువగా మరిగించడం వల్ల పాలలోని యాంటీ ఆక్సిడెంట్ గుణాలు నశిస్తాయి. దీని వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు పోతాయి. మిల్క్ టీని ఎక్కువగా తాగడం ద్వారా, మీరు మొత్తం ఆరోగ్యానికి దోహదపడే కొన్ని ముఖ్యమైన సమ్మేళనాలను కోల్పోతారు.జీర్ణ సమస్యలు: బ్రూడ్ టీని ఎక్కువగా తాగడం వల్ల జీర్ణ సమస్యలు తలెత్తుతాయి. ఎందుకంటే దీనిని కాచినప్పుడు అది దాని ప్రోటీన్ నిర్మాణాన్ని మారుస్తుంది. ఇది తాగిన తర్వాత జీర్ణం కావడం కష్టమవుతుంది. ఇది గ్యాస్, కడుపు ఉబ్బరం, కడుపులో అసౌకర్యం వంటి సమస్యలను కలిగిస్తుంది.

## టీమిండియా ఓపెనర్లు ఎవరు? కోచ్ రాహుల్ ద్రవిడ్ సమాధానమిదే.



టీ20 ప్రపంచకప్ 2024 కోసం టీమ్ ఇండియా పూర్తి స్థాయిలో సిద్ధమైంది . జూన్ 5న ఐర్లాండ్‌తో జరిగే మ్యాచ్‌తో టీమ్ ఇండియా ప్రపంచకప్ ప్రచారాన్ని ప్రారంభించనుంది. అయితే ప్రపంచకప్ మ్యాచుల్లో టీమిండియాకు ఓపెనర్లుగా ఎవరనేది ఆసక్తికరంగా మారింది. ఎందుకంటే ఈ ఐపీఎల్‌లో ఆర్‌సీబీ తరుపున చెలరేగిన విరాట్ కోహ్లి 741 పరుగులు చేసి అద్భుతంగా రాణించాడు. అందుకే కింగ్ కోహ్లి ఇన్నింగ్స్‌ను రోహిత్ శర్మతో ప్రారంభించడం మంచిదన్న అభిప్రాయాన్ని మాజీ క్రికెటర్ ముందుంచాడు. బంగ్లాదేశ్‌తో జరిగిన వార్మప్ మ్యాచ్‌కు విరాట్ కోహ్లీ కూడా అందుబాటులో లేడు. కాగా, సంజూ శాంసన్, రోహిత్ శర్మలు టీమ్ ఇండియాకు స్టార్టర్లుగా కనిపించారు. అట్టా యశస్వి జైస్వాల్‌ను పక్కనబెట్టి శాంసన్‌కు అవకాశం ఇచ్చినా ఒక్క పరుగు మాత్రమే చేసింది. కాబట్టి సంజూ శాంసన్ ఓపెనర్‌గా బరిలోకి దిగే అవకాశం లేదని చెప్పొచ్చు. ప్రస్తుత పరిస్థితుల్లో విరాట్ కోహ్లీ, యస్వావి జైస్వాల్ మధ్య ప్రత్యక్ష పోటీ నెలకొంది. రాహుల్ ద్రవిడ్ కూడా దీనిని స్పందించాడు.తాజాగా మీడియా సమావేశంలో టీమ్ ఇండియాకు ఓపెనర్లు ఎవరు అనే ప్రశ్నకు రాహుల్ ద్రవిడ్‌ను అడగ్గా, ఎవరన్నది ఇప్పుడే వెల్లడించను అని చురుగ్గా సమాధానం ఇచ్చాడు. 'మాకు చాలా ఎంపికలు ఉన్నాయి. కాబట్టి మా స్టార్టింగ్ పెయిర్ ఎవరనేది ఇంకా వెల్లడించాలనుకోవడం లేదు. టీమిండియా ఇన్నింగ్స్‌ని రోహిత్ శర్మ, యశస్వి జైస్వాల్ ప్రారంభించారు. విరాట్ కోహ్లీ ఐపీఎల్‌లో ఓపెనర్‌గా ఆడాడు. కాబట్టి మాకు మూడు ఎంపికలు ఉన్నాయి. ఈ ఎంపికలను దృష్టిలో ఉంచుకుని మేం జట్టును ఎంచుకున్నాం. ఈ మ్యాచ్‌ల పరిస్థితులు, కూర్పు ఆధారంగా మనకు కావలసిన ఓపెనింగ్ జోడిని మేము ఎంచుకుంటాం' అని ద్రవిడ్ అన్నాడు.ద్రవిడ్ కామెంట్లను బట్టి చూస్తే టీమిండియా ఓపెనర్‌గా విరాట్ కోహ్లి వచ్చే అవకాశాలను కొట్టిపారేయలేం. అందుకు తగ్గట్టుగానే న్యూయార్క్ వేదికగా ఐర్లాండ్ తో జరిగే మ్యాచ్ లో విరాట్ కోహ్లి, రోహిత్ శర్మలు ఇన్నింగ్స్ ప్రారంభించినా ఆశ్చర్యపోనవసరం లేదు.రోహిత్ శర్మ (కెప్టెన్), హార్దిక్ పాండ్యా (వైస్ కెప్టెన్), యస్వావి జైస్వాల్, విరాట్ కోహ్లీ, సూర్యకుమార్ యాదవ్, రిషబ్ పంత్, సంజు శాంసన్, శివమ్ దూబే, రవీంద్ర జడేజా, అక్షర్ పటేల్, కుల్దీప్ యాదవ్, యుజ్వేంద్ర చాహల్, అర్ష్దీప్ సింగ్, మహ్మద్ సిరాజ్, జస్ప్రీత్ బుమ్రా.

Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9347445050,RNI APTEL/2012/45237..